క్లుప్తంగా

విరాళాల సేకరణ



చిట్యాల: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇంట్లోని వస్తువులు తడిసి ఇబ్బంది పడుతున్న బాధితుల కోసం సీపీఎం మండల కార్యదర్శి చింతల రజినీకాంత్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వెంచరామి, కుర్మపల్లి, చైన్‌పాక, వంకటేశ్వర్లపల్లి గ్రామాల్లోని బాధితులకు ఈ విరాళాలను సేకరించి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నవీన్, మహిళలు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

కాటారం: మండల కేంద్రంలోని చింతకాని క్రాస్ వద్ద ఎస్సై అభినవ్ ఆధ్వర్యంలో గురువారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రం మీదుగా వెళ్తున్న వాహనాలను తనిఖీ చేసి ప్రయాణికుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రధాన కూడలిలో రాత్రి వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్సైతో పాటు సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు 'గాలికుంటు' టీకాలు



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం మెట్‌పల్లి, నాగేపల్లి, ఎడపల్లి గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ మండల వైద్యాధికారి డాక్టర్ టి.మల్లేష్ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో జేవీఓ సరళ, ఎల్ఎస్ఏ కల్యాణ్, వీఏ నాగభూషణం, ఓఎస్‌లు లక్ష్మణ్, లావణ్య పాల్గొన్నారు.

బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలి

మల్హర్: పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలని జాతీయ బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విజయగిరి సమ్మయ్య డిమాండ్ చేశారు. మండలంలోని కొయ్యూరు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమ్మయ్య మాట్లాడారు. చట్ట సభల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. సామాజిక న్యాయం కోసం బీసీలు ఐక్యంగా పోరడాలని వెల్లడించారు. ఈనెల 8న నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమానికి బీసీ కుల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మండలాభివృద్ధికి పాటుపడుతా..

మహదేవపూర్: మండలాభివృద్ధికి నిరంతరం పాటుపడుతా అని ఎంపీపీ రాణిబాయి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ విలేకరులతో మాట్లాడారు. తనపై అవిశ్వాసం పెట్టి అగ్రవర్ణలకు వత్తాసు పలికిన పుట్ట మధు సమాధానం చెప్పలని డిమాండ్ చేశారు. తనకు అవిశ్వాసంలో మద్దతు తెలిపిన కాంగ్రెస్ ఎంపీటీసీలకు కృతజ్ఞతలు తెలిపారు. అధికార పార్టీని విడే ఆలోచన లేదని, మిత్రులు స్నేహితులతో చర్చించి భవిష్యత్ కార్యచరణ ప్రాకటిస్తానని అన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని పలువురు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో, గ్రామాల్లో పిల్లలకు గురువారం నులిపురుగు నివారణ మాత్రలు వేశారు. నులిపురుగుల నివారణపై అవగాహన కల్పించారు.

- సాక్షి నెట్‌వర్క్


చిట్యాల: నులి పురుగు నివారణ మాత్రలు వేస్తున్న ఎంపీపీ దావు వినోద


మల్హర్: విద్యార్థులకు మాత్రలు వేస్తున్న ఎంపీపీ మల్లారెడ్డి


కాళేశ్వరం: మాత్రలు వేస్తున్న వైద్యాధికారి సుస్మిత


మొగుళ్లపల్లిలో..


పలిమెలలో..


మహాముత్తారంలో..

నిత్యావసర సరుకుల పంపిణీ


చిట్యాల: సరుకులు పంపిణీ చేస్తున్న కీర్తిరెడ్డి


టేకుమట్లలో..

చిట్యాల: మండలంలోని వెంచరామి, కుర్మపల్లి కాల్వపల్లి, వెంకటేశ్వర్లపల్లి గ్రామాల్లోని వరద బాధితులకు బీజేపీ అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి గురువారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులను, పంటలు నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, నాయకులు రఘు, రాజేందర్, మహేష్, శ్రీనివాస్, కుమార్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లలోకి వరద చేరి ఇంట్లోని వస్తువులు అన్ని తడిసి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీంతో బాధితులకు టేకుమట్ల మాజీ సర్పంచ్ పెరుమాండ్ల లింగయ్య గౌడ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు క్రాంతి గౌడ్ గురువారం బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆయన వెంట యశ్వంత్, అనిల్, చారి, ప్రవీణ్, రాజు తదితరులు ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి


భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ శంకర్‌నాయక్

కాటారం: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి ఎంపీడీఓ శంకర్‌నాయక్ ప్రిన్సిపాల్, వార్డెన్‌కు సూచించారు. మండలంలోని మేడిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను గురువారం ఎంపీడీఓ తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టిక, స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడంతో పాటు నాణ్యత పాటించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని ఆదేశించారు. ఎంపీడీఓ వెంట ఎంపీఓ ఉపేంద్రయ్య, ప్రిన్సిపాల్ రవిశంకర్, పంచాయతీ కార్యదర్శి రాకేశ్ ఉన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి


మాట్లాడుతున్న సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: నియోజకవర్గంలో వర్షాలతో మోరంచపల్లి, వెంకటేశ్వర్లపల్లి, కుందనపల్లి, సుబ్బక్కపల్లి, పెద్దంపల్లి, కురుమపల్లి, వెంచరామి, అంకుశాపూర్, చైన్‌పాక, రామకృష్ణాపూర్(వి) తదితర గ్రామాలల్లో సర్వం కోల్పోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1 లక్ష సాయమందించి ఆదుకోవాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ తప్పిదంవల్లే నియోజకవర్గంలో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని ఆరోపించారు. టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధు, దేవన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ఉడుత సరోజన రాయమల్లు, నాయకులు అంబాల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, రాంనేని రవీందర్, తోట రంజిత్, హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం


చెక్కు అందజేస్తున్న అధికారులు, సంఘం బాధ్యులు

చిట్యాల: మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన చింతల రాము మండల కేంద్రంలోని ఐకేఆర్‌పీ కార్యాలయంలో పని చేసేవాడు. కాగా రాము ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పీఆర్‌టీయూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాంకుమార్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, ఎంఈఓ రఘుపతి గురువారం పరామర్శించారు. చిట్యాల, రేగొండ, జిల్లాలోని వివిధ మండలాల ఉపాధ్యాయుల సహకారంతో ఆయన కుటుంబానికి నాలుగు లక్షల రూపాయల చెక్కును అందించారు. పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు రేగూరి సుభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్‌కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న నిర్వాహకులు

మల్హర్: మండలంలోని మీసేవ సెంటర్‌పై అకారణంగా దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ..తహసీల్దార్ శ్రీనివాస్‌కు మండల మీసేవ నిర్వాకులు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అకారణంగా బుధవారం రోజున ఓ వ్యక్తి మీసేవలోని ఫర్నిచర్, ప్రింటర్, మానేటర్ ధ్వసం చేశారని వినతిప్రతంలో పేర్కొన్నారు. దాడికి నిరసనగా ఈనెల 8 వరకు మీసేవ కేంద్రాలు బంద్ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు లక్ష్మణ్, సందీప్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంట పొలాల పరిశీలన


రైతులతో కలిసి పొలాలను పరిశీలిస్తున్న నారాయణరెడ్డి

మల్హర్: మండలంలోని తాడిచర్ల గ్రామంలో వరదల కారణంగా దెబ్బతిన్న, ఇసుక మేటలు వేసిన పొలాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంట పొలాలు నష్ట పోయిన వివరాలను కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అన్ని విధాలుగా నష్టపోయిన కుటుంబాలను సీఎం కేసీఆర్, ప్రభుత్వం ఆదుకుంటుందని, అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. మానేరు నదిపై కరకట్టల నిర్మాణం చేపట్టాడాని ప్రభుత్వం దృష్టికి తీసుకపోనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మావోయిస్టులకు సహకరించొద్దు


మహాముత్తారం: మాట్లాడుతున్న ఎస్సై సుధాకర్


మహదేవపూర్‌లో..

మహాముత్తారం: మావోయిస్టులకు ఎవరూ సహకరించొద్దని మహాముత్తారం ఎస్సై సుధాకర్ గొత్తికోయలకు సూచించారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా మండలంలోని సింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని దండేపల్లి గొత్తికోయ గూడాన్ని గురువారం ఎస్సై సందర్శించారు. గూడెంలో ఎంతమంది నివాసం ఉంటున్నారనే సమాచారాన్ని సేకరించారు. మావోల వారోత్సవాల సందర్భంగా గూడాల్లోకి మావోయిస్టులు వచ్చే అవకాశం ఉన్నట్లు తమకు సమాచారం ఉందని అలాంటి వారు గూడాల్లోకి ఎవరూ వచ్చిన పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం వారికి బియ్యం పంపిణీ చేశారు. చిన్నారులకు బిస్కెట్‌ప్యాకెట్లు అందజేశారు. బడి ఈడు పిల్లలను బడికి పంపించాలని సూచించారు. ఎస్సై ఎంట సీఆర్పీఎఫ్,సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

మహదేవపూర్: మావోయస్టులకు సహకరిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. గురువారం పెద్దంపేట గ్రామంలో పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఆర్ఎస్సై ఫిరోజ్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని పలువురు నాయకులు పేర్కొన్నారు. రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు, రైతు బంధు సమితి సభ్యులు, రైతులు గురువారం జిల్లా వ్యాప్తంగా క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ పూర్తి చేయాలని నిర్ణయించడం సంతోషకరమైన విషయమన్నారు.

- సాక్షి నెట్‌వర్క్


టేకుమట్ల: కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు


చిట్యాలలో..


గోరికొత్తపల్లిలో..


రేగొండలో..


మల్హర్: మల్లారంలో..


మొగుళ్లపల్లిలో..

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం


మల్హర్: అవగాహన కల్పిస్తున్న విజయ


మహాముత్తారంలో..


టేకుమట్లలో..


మహదేవపూర్‌లో..


కాటారంలో..

మల్హర్: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కమని అంగన్‌వాడీ సూపర్ వైజర్ సరస్వతి అన్నారు. తల్లి పాల వారోత్సావాల్లో భాగంగా మండలంలోని అన్సాన్‌పల్లి, నాచారం గ్రామ పంచాయతీ పరిధిలో తల్లిపాల ప్రాముఖ్యతపై గురువారం అవగాహన కల్పించారు నిర్వహించారు. పుట్టిన బిడ్డకు ముర్రు పాలు మొదటి టీకాగా పనిచేస్తుందన్నారు. వ్యాధి నిరోధక శక్తి పెంచి రోగాల భారీన పడకుండా చూస్తుందని తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ సెంటర్ డాక్టర్ ప్రత్యూష, ఏఎన్ఎం భాగలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, రమాదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: మండలంలోని అంకుషాపూర్, సోమనపల్లి గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం బాలికలకు కిషోర్ అమృతం ప్యాకెట్లు అంగన్‌వాడీ టీచర్లు తోట భాగ్యలక్ష్మి, మారెపెల్లి తిరుమల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శిల్ప, కిషోర్ బాలికలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

మహాముత్తారం: తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని కోనంపేట అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు బాలింతలకు ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు చేతుల మీదుగా కిషోరామృతం పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులకు వైద్యాధికారి సందీప్ అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి బాలింతలు, గర్భిణులు తీసుకోవాల్సిన పోషకాహారాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు లింగమల్ల శ్యామల, స్వప్న, పద్మ, రాజేశ్వరి, భానుమతి, స్వరూప, రాద తదితరులు పాల్గొన్నారు.

కాటారం: మండలంలోని రేగులగూడెం, దేవరాంపల్లి అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్లు, కిశోర బాలికలు, చిన్నారులు ఫ్ల కార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రతి శిశువుకి పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలని సూచించారు. అనంతరం కిశోరామృతం ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వీణ, అంగన్‌వాడీ టీచర్లు కమలాదేవి, అన్నపూర్ణ, మహిళలు పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంలో గురువారం సీడీపీఓ రాధిక ఆధ్వర్యంలో కిశోరబాలికలకు కిశోరామృతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణిబాయి, జెడ్పీటీసీ అరుణ, సూపర్‌వైజర్ నాగరాణి, సుజాత, సత్యవాణి, నాగలత, శోభరాణి పాల్గొన్నారు.

'అధికారుల నిర్లక్ష్యంతోనే చెరువుకు గండి'

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి (ఎస్ఎం) గ్రామ శివారులో కాకతీయుల కాలంలో కట్టిన దొమ్మడిపల్లి చెరువు చెరువుకు గండి పడటం అధికారుల నిర్లక్ష్యమే కారణమని రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ కర్ణాటకపు సమ్మయ్య ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో పెద్ద చెరువులలో దొమ్మడిపల్లి చెరువు రెండవదన్నారు. ఈ చెరువు కింద భూపాలపల్లి మండలానికి చెందిన కొత్తపల్లి, చిట్యాల మండలాలకు చెందిన గోపాలపురం, కొత్తపేట, బావుసింగుపల్లి, ఒడితల, రేగొండ మండలానికి చెందిన పోనగండ్ల, గణపురం మండలానికి చెందిన దుబ్బపల్లి గ్రామాలకు చెందిన రైతుల భూములు ఉన్నాయన్నారు. వారందరూ ఈ చెరువు మీదనే ఆధారపడి బతుకుతున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని యుద్ధ ప్రాతిపదికన చెరువు కట్టను మరమ్మతు చేయాలని దీనికి కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. గోపాలపురం రైతులు దూడపాక కిరణ్, కొత్తపల్లి సర్పంచ్ రఘు, సతీష్ పాల్గొన్నారు.